నవతరం
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2018/76747
జిల్లా అనుబంధం
NAVATARAM | PAGE: 01 | TG & AP
DATE: 01-09-2026

## చెల్లి, బుజ్జి అంటూ కానిస్టేబుల్ రాసలీలలు



ఖమ్మం, నవతరం: ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాంబ్ స్క్వాడ్ లో పని చేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ రాంబాబు, కోర్టుకు వచ్చిన వివాహితను చెల్లి, బుజ్జి అంటూ లోంగదిసుకొని అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. భార్య వ్యవహారంపై అనుమానం వచ్చిన భర్త నిఘా పెట్టగా తన భార్యతో, కానిస్టేబుల్ రాంబాబు ఏకాంతంగా ఉన్నప్పుడు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు.. ఇంతకు ముందు ఇద్దరు ఏకాంతంగా గడిపినప్పుడు తీసుకున్న వీడియోలు భార్య ఫోన్లో దొరికాయి. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నప్పుడు భర్తపై కానిస్టేబుల్ రాంబాబు దాడి చేసి పారిపోయాడు.. 10 ఏండ్ల ప్రేమ, ఇద్దరు పిల్లలు ఉన్న తన భార్యను కేసు విషయంలో వస్తే ఇలా ట్రాప్ చేయడం ఏంటని భర్త ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు.

# పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు కృషి

**కోటబొమ్మాళి, నవతరం:** కోటబొమ్మాళి మెయిన్ రోడ్ మార్కెట్ సెంటర్లో తెలుగు జాతి ముద్దుబిడ్డ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త, కోటబొమ్మాళి బంగారు వర్తకుల సంఘం అధ్యక్షులు తంగుడు నాగభూషణం పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 1952లో మద్రాసులో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగం ఫలితంగానే 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, ఆ తర్వాత దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు పడ్డాయని గుర్తు చేశారు. అటువంటి మహనీయుడి విగ్రహం కోటబొమ్మాళిలో లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



కోటబొమ్మాళి మెయిన్ రోడ్ మార్కెట్ సెంటర్ అనేది మండలంలోనే అత్యంత రద్దీ ప్రాంతమని, చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలు నిత్యం అక్కడికి వస్తుంటారని, జాతీయ రహదారికి అతి దగ్గరలో ఉండటంతో అటుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ విగ్రహం కనిపిస్తుందని, అది మన ఊరికి కూడా గౌరవం తెస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ విగ్రహ ఏర్పాటు అనేది ఒక వ్యక్తి వల్ల అయ్యే పని కాదని, గ్రామం మొత్తం ఏకమై చేయాల్సిన పని అని అన్నారు. ఈ విషయంపై త్వరలోనే గ్రామ పెద్దలు, మేధావులు, యువజన సంఘాలు, వ్యాపారవేత్తలతో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఒక వినతిపత్రాన్ని రూపొందించి రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, ప్రభుత్వపరంగా అనుమతులు, సహకారం కోరతామని స్పష్టం చేశారు. విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా బంగారు వర్తకుల సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తానని, విగ్రహ తయారీకి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తానని తంగుడు నాగభూషణం హామీ ఇచ్చారు. విగ్రహం ఏర్పాటు అనంతరం ప్రతి ఏటా డిసెంబర్ 15న ఆయన వర్ధంతి, మార్చి 16న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.